ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 6TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 131 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 6 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 131 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బిజెపి వైపు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు



## బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం

# పెద్ద ఉదాహరణ

### అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
### బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
### మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక



**ఖమ్మం,ఆగస్టు 5:**

కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని

సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

## ఇచ్చిన హామీలు

# అమలుచేస్తున్నాం

### చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం
### ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**మేడ్చల్,ఆగస్టు 5:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నా మన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో

## పత్రికలు సమాజానికి

# దర్పణం లాంటివి

### మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి
### 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు



**హైదరాబాద్,ఆగస్టు 5:**

పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు.

# మరిన్ని సుంకాలు పెంచుతాం

### భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు



**వాషింగ్టన్,ఆగస్టు 5**

: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభం అవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై

## ఆగస్టులో పెరగనున్న యూరియా వినియోగం

### మరో 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం
### తక్షణం విడుదల చేయాలని
### కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్,ఆగస్ట్5:**

రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా

## ఆరు లైన్ల రహదారిగా

# విజయవాడ హైవే

### కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి
### తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ,ఆగస్ట్5:**

మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు– సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు.

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు.

ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ–, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు– జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## బిజెపి వైపు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు

త్వరలోనే పార్టీలో చేరుతారని ప్రచారం

హైదరాబాద్,ఆగస్ట్5: కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ పార్టీకి మరో సంక్షోభం వచ్చి పడింది. ఆ పార్టీకి చెందిన పది మంది మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. వీరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్టు– సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో చిక్కిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి కూడా పార్టీలో బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అదే విధంగా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కీలక నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్టు– సమాచారం. ఈ నెల 9న నలుగురు మాజీ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బీజేపీ కీలక నేతల బీఎల్ సంతోష్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనేందుకు రెడీ అయిపోయారని సమాచారం. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నట్టు– తెలుస్తోంది. రెండో దఫాలో మరో ఆరుగురు బీజేపీలో చేరుతారని సమాచారం.

అయితే బీజేపీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో పాల్గొన్న నేతలంతా బీఎల్ సంతోష్‌తో మంతనాలు సాగించినట్టు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యేతో

పాటు– మరో ఇద్దరు కీలక నేతలు కారు దిగుతారని సమాచారం.

## ఆగస్టుట్లో పెరగనున్న యూరియా వినియోగం

సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు–గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని

తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్టు– పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు. దాంతో పాటు– ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## మరిన్ని సుంకాలు పెంచుతాం

సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

## బిసి రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన

**నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా**

**గురువారం రాష్ట్రపతిని కలసి వినతిపత్రం సమర్పణ**

**మంత్రి వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్టు 5(ఆర్ఎన్ఎ):పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ

సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. బుధవారం జంతర్ మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు. బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఎంపీల వాయిదా తీర్మానాలు, ధర్నా, గురువారం రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే

కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు– ఆయన తెలిపారు. కార్మికుల డిమాండ్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో నేరుగా మాట్లాడతాను. ఈ అంశాలన్నిటినీ దిల్ రాజుకు అప్పగించాము. ఆయన ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చలు జరుపుతున్నారుని వెల్లడించారు. ఆయన మరింత మాట్లాడుతూ, 'పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు. టికెట్ ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాము. కాబట్టి, కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి, నిర్మాతలు తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

## పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం–విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు,

తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం – విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్


ఇచ్చిన ఆరు గ్యారంటీ– హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ–లు ఏర్పాటు– చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు– తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు.

పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని

స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ–ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.



## ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

**ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం**

**11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం**

న్యూఢిల్లీ,ఆగస్టు5 : ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది.

ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు– తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా

కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్–రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్–వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్–రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్–రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్–రేంజ్ వెర్షన్ ఆన్–రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.

# సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 5 ఆగస్టు /అక్షరం న్యూస్ :**

కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టియుసి నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమై నది, ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని, వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు అంశాలపై గోదావరిఖనిలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో తీర్మానించిన అంశాలను కొత్తగూడెం ఏరియా నాయకులకు తెలియజేస్తూ అందులో ముఖ్యంగా కారుణ్య నియమకాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు కొన్ని నెలలుగా అన్ఫిట్ చేయకుం డా డ్యూటీ లేక కుటుంబాన్ని పోషించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులకు మరోసారి బోర్డులో అవకాశం కల్పించాలని, సొంత ఇంటి కల, పెర్క్ పై ఆదాయపన్ను రాయితీ,సూటబుల్ జాబ్ ఇతర పలు సమస్యలపై చర్చించారని తెలియజేశారు. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల ఏడో తారీఖున మైన్సు, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని తెలియజేశారు. అదేవిధంగా 14 వ తారీకు రోజున జి.ఎం కార్యాలయం ముట్టడికి ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. కార్మికుల పక్షాన ఎల్లప్పుడు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ నాయకులు జీదుల రాజేశ్వరావు, మేంగాని అశోక్, మల్లారపు కొమరయ్య , సీతారామరాజు, ట్రెజరర్ భీముడు,ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య గోపి కుమార్ స్వామి,ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, మోహన్ రెడ్డి, డి శంకర్ బాబు సిహెచ్ సాగర్, మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవిర ఐమంత్స్, బి వెంకటస్వామి,వై శంకర్, చందులాల్,



బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, జడల చంద్రశేఖర్, భాను కమల్, కే కుమార్, క్రాంతి కుమార్, టి రమేష్, పి కృష్ణ, వల్లాల సాంబశివరావు, కొమ్ము సాంబయ్య, లక్ష్మీనారాయణ కోరి, బండి సంపత్, డేవిడ్ రాజ్, లెనిన్ బాబు, అమర్ లాల్, వేణుగోపాల్, మంగ రమేష్, ఐఎన్టియు సి వివిధ కమిటీ నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సెప్టెంబర్ 01 పిఆర్టీయూ టిఎస్ ధర్నాను విజయవంతం చేయండి

**-పిఆర్టీయూ టిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గండు కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్**

**పెద్దపల్లి మండలంలో పిఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 5 అక్షరం న్యూస్**

2004 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు అమలుచేస్తున్న సిపిఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన పిఆర్టీయూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

కావున ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమంను విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గండు కృష్ణమూర్తి మరియు కానుగంటి శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, లక్కరుసు రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిలువేరు సదాశివ, నీలం నరెందర్ పిఆర్టీయూ సినియర్ నాయకులు కాసార్ల శ్రీనివాస్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.లి

# కాళ్వేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలను ప్రజలు గమనించాలి

**పవర్ పాయింట్ ప్రజంటెషన్ ద్వారా వివరించిన మాజీ మంత్రి హరీశ్‌రావు**

**పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ప్రత్యక్ష ప్రసారం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ మాజీ పుట్ట మధుకర్**





**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 05 అక్షరం న్యూస్**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై వాస్తవ విషయాలను మాజీ మంత్రి హరీశ్‌రావు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించగా పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు దీనికి మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్ పుట్ట మధుకర్ పార్టీ ముఖ్య నాయకులు కౌశిక హరి గంట రాములు రఘువీర్‌సింగ్, ఉప్పు రాజ్‌కుమార్ గోపు అయిలయ్య యాదవ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు హాజరై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసే కుట్రలను ప్రజల గుర్తించి రాబోయే ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై కక్షతోనే పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఏమైనా కక్షలు ఉంటే రాజకీయంగా ఎదుర్కొవాలనే కానీ అమాయక రైతులకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు ఓవైపు వర్షాలు పడక ప్రాజెక్టు నీళ్లు విడుదల చేయక ఎరువుల కొరత వేసిన పంటలు ఎండిపోయి రాష్ట్రంలో వ్యవసాయం ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు గోదావరిలో నీళ్లు వృధాగా పోతున్నా కూడా పంటలకు సాగు నీరు ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాలం చెల్లిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నుంచి వెంటనే నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కళ్ల ముందే నీళ్లు వృధాగా పోతుంటే గుండె అవిసిపోతున్నది

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు బరాజ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. కేసీఆర్‌పై కక్ష్యతో చుక్క నీళ్లు ఆగకుండా గేట్లు తెరిచి పెట్టారని కళ్ల ముందే నీళ్లు వృధాగా పోతుంటే గుండె ఆవిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్దపల్లి జిల్లా ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు ఎనకట చెరువు మత్తడి తెగితే ఇసుక బస్తాలు వేసి నీళ్లు ఆపుకునేటోళ్లం కానీ, నేడు మేడిగడ్డ బరాజ్‌లో రెండు ఫిల్లర్లు కుంగిపోతే తాత్కాలిక మరమ్మత్తులు చేసి నీళ్లు ఆపాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు కేవలం బీఆర్ఎస్ పార్టీని చులకన చేయాలనే దురేద్ధ్యంతో ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇవ్వకుండా రైతులను గోసపెట్టుకుంటున్నదని ఆరోపించారు కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శనకు వెళ్లినప్పుడు అక్కడ గోదావరి నుంచి నీళ్లు వృధాపోవడం చూసిన బీఆర్ఎస్ శ్రేణులు భావోద్వేగానికి గురయ్యారని అన్నారు కాంగ్రెస్ బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటై రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని విమర్శించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

## సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగష్టు -05(అక్షరం న్యూస్ )**

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాడమే లక్ష్యం అని ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో ని చీకోడ్ గ్రామంలో నూతన ట్రాన్స్ ఫార్మర్లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100కేవీ, 60కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్య తీరుతుందని పేర్కొన్నారు

రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ముస్తాబాద్ సెస్ సదన్ కార్యాలయ పరిధిలోని తనకు గాని, విద్యుత్ అధికారులకు సమాచారం ఇస్తే వెంటనే పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారాం పల్లె రాజయ్య, కరెడ్ల తిరుమల్ రెడ్డి, గూడ రాజిరెడ్డి, గూడ సురేందర్ రెడ్డి, సీతారాం పల్లె మల్లయ్య, హెల్పర్ యాడారపు అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలోని శెనగ చెరువులోకి గోదావరి జలాలు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరంన్యూస్ )ఆగస్టు 05:**



రఘునాదపల్లి మండల కేంద్రంలోనిశెనగ చెరువుకు అశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువ నుండిపైపులు వేసి గోదావరి జలాలతో నింపడానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చెరువులోకి పైపుల ద్వారా గోదావరి జలాలు రావడం మంగళవారం ప్రారంభమయ్యాయి. చెరువులోకి గోదావరి జలాలు వస్తుండడంతో గ్రామస్థులు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ బాసు మియా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, కడారి రవి, శాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి.

## భూక్యా రమేష్ డిమాండ్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 5 ఆగస్టు /అక్షరం న్యూస్ :**

ప్రజల కోసం నిరంతరం కష్టపడుతు, వారి ఆరోగ్య క్షేమాలు కంటికి రెప్పలా కాపాడుతున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా డే ల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మీటింగ్లలో భూక్య రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆశ వర్కర్ల చేత చేపిస్తూ, వారి శ్రమను గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చెల్లిస్తున్నట్లు ఫిక్స్ వేతనం కూడా ఇవ్వకుండా పారితోషికాల పేరుతోటి వేతనం చెల్లించడం సరైనది కాదన్నారు. ఫిక్స్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000 ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల పేరుతోటి ఎన్ హెచ్ ఎం స్కీంకు నిధులు తక్కువ కేటాయించి ఆశా వర్కర్ల ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లెల చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి ని ఐక్యంగా ఎండగట్టాలన్నారు. ఆశా వర్కర్లంతా ఐక్యంగా పోరాటం చేస్తూ ముందుకు సాగాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు, రామ సీత, గంగ, లత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు

# కల్వల లో ఘనంగా గంట సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు.



**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 5/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోగల కల్వల గ్రామంలో మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా కల్వల గ్రామంలో మండల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, గండి శ్రీనివాస్, సామ సుధాకర్, కొంగర శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆర్.ఎఫ్.సి.ఎల్ ద్వారా ఆగస్టు 6న 3 వేల మెట్రిక్ టన్నులు యూరియా పెద్దపల్లి జిల్లాకు స్టాక్ తరలింపు**

**వారం రోజులలో జిల్లాకు చేరుకొనున్న మరో 3 వేల మెట్రిప్ టన్నుల యూరియా కేటాయింపు**

**యూరియా నిల్వల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 05 అక్షరం న్యూస్**


పెద్దపల్లి జిల్లాలో రైతుల సాగు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో ప్రస్తుతం 2270 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఆగస్టు 6న ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి మనకు 3,000 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని, వారం రోజులలో అదనంగా మరో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని, రైతులు ఆందోళనతో యూరియాను అదనంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం రైతుల డోసు ఎంత కావాలో అంతే కొనుగోలు చేయాలని, ప్రతి రైతు ఈ విధానాన్ని పాటించాలని అప్పుడే యూరియా పంపిణీ సాఫీగా సాగుతుందని అన్నారు.

నాలుగు నెలలకు అవసరమైన యూరియా ఒకేసారి కొనుగోలు చే చేయవద్దని, దీనివల్ల రైతులకు నష్టం కలుగుతుందని , పరిమితికి మించి యూరియా వాడవద్దని ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు .

ప్రస్తుతం యూరియా కొనుగోలు చేసి నిల్వ ఉంచడం వలన దానిలో ఉన్న నత్రజని ఆవిరి చెందుతుందని, ప్రస్తుత డోస్ కి అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా రైతులకు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్లరాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురైషి సంతాపం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 5 ఆగస్టు/ అక్షరం న్యూస్ : ఆదివాసి ఉద్యమ నేత జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురైషి సంతాపం వ్యక్తం చేశారు.జార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలో,గిరిజన సమస్యల పరిష్కారంలో మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని కొనియాడారు.మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబు సోరెన్ మొదటి నుంచి మద్దతుగా నిలిచారని,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన బలమైన వాదన వినిపించారన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# యంగ్ ఇండియా స్కూళ్లతో కొత్త విద్యా యుగానికి నాంది"



## మంత్రి పొంగులేటి

**ఖమ్మం ఆగష్టు 05 (అక్షరం న్యూస్)**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ "పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేయనున్నాం" అని హామీ ఇచ్చారు.

గతంలో విద్యలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 470 కోట్లను విద్యాభివృద్ధికి కేటాయించామని తెలిపారు. జేఎన్‌టీయూ ఏర్పాటు కోసం 208 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో ఐటీఐ కాలేజీ మంజూరు చేయించామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన రెసిడెన్షియల్ స్కూళ్లు కోళ్లపారాలు, రైస్ మిల్లుల్లో మారిపోయాయని విమర్శించారు. కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అందరూ ఒకే వేదికపై చదువుకునేలా యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కూడా ప్రారంభించాం" అని పేర్కొన్నారు.



"బీఆర్ఎస్ నిర్వాకం వల్లే విద్యార్థులు ఈ దుస్థితికి చేరుకున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు" అంటూ గత ప్రభుత్వ పెద్దలపై విమర్శలు గుప్పించారు."ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలకు పంపిస్తున్నారు. ఆ కోరిక నెరవేర్చే బాధ్యత మీది. విద్యార్థుల కోసం ఏదైనా కావాలన్నా నేను సాయం చేస్తా" అని భరోసా ఇచ్చారు.

# సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి**

**వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**తిరుమలాయపాలెంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రకృతి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ఆగష్టు 05 (అక్షరం న్యూస్)**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల, సామాజిక ఆర్యోగ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, మెడికల్ ఫార్మసి, ఎమర్జెన్సీ ఓ.టి, క్యాజువాల్టీ, ఇన్ పేషంట్, పురుషుల వార్డు, ప్రసవ గది, ఇసిజి రూమ్, ల్యాబ్ శాంపిల్ గది, ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. పేషంట్ల వార్డుల కిటికీలకు పరదాలు పెట్టాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు.

ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా గర్భిణీ మహిళలు, పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ఆశా సిబ్బంది గ్రామాలలో పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా ప్రత్యేక వైద్య అందించేలాగా చూడాలని తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్





అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన వైద్య పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధి కి 69 లక్షల నిధులు మంజూరు



**మద్నూర్ / ఆగస్టు 05 (అక్షరం - కామారెడ్డి )**

రాష్ట్ర సరిహద్దు మార్కెట్ కమిటీ అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ వారు 69 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ తెలిపారు. మంగళవారం రోజున మార్కెట్ యార్డు ఆవరణలో మార్కెట్ కమిటీ పాలక వర్గం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయా శాఖ మంత్రి, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. మద్నూర్ మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు 69 లక్షల రూపాయల ప్రొసీడింగ్ మంజూరు కావడం తో హర్షం వ్యక్తం చేశారు. మంజూరైనా నిధులతో మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు నిధులు ఖర్చు చేసి మార్కెట్ లో సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ పాలక వర్గం సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు (స్వామి ), సంతోష్ మేస్త్రి, విట్టల్ గురూజీ, సొసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, కొండా గంగాధర్, దిగంబర్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ గుర్తింపు హాజరు పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- రాష్ట్ర పరిశీలకులు ఎన్ వి దుర్గా ప్రసాద్**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 5 అక్షరం న్యూస్**

ఉపాధ్యాయులు తమ తో పాటు విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు పై ప్రత్యేక శ్రద్ద చూపి ప్రతి రోజు వంద శాతం పూర్తి చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్ డిప్యుటీ డైరెక్టర్, రాష్ట్ర విద్యా పరిశీలకులు ఎన్ వి దుర్గా ప్రసాద్ అన్నారు. పెద్దపల్లి లోని జిల్లా ఫరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సమావేశ మందిరం లో జరిగిన ఎం ఈ వోలు,స్కూల్ కాంప్లెక్స్ మరియు పి ఎం శ్రీ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి ల తో జరిగిన రివ్యూ మీటింగ్ లో పాల్గొని ప్రశాంగించారు. ముఖ హాజరులో పెద్దపల్లి జిల్లా ను రోల్డ్ మోడల్ గా తీసుకొని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి డి. మాధవి మాట్లాడుతూ విద్యా శాఖలోఉపాధ్యాయుల తో పాటు విద్యా శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సామాన్యయం తో పనిచేస్తు ముఖ హాజరు తో పాటు విద్యార్థులకు నాణ్యత తో కూడిన విద్య ను అందించుటకు కృషి చేయాలని అన్నారు. జిల్లా ప్లానింగ్ అధికారి మల్లేశం గౌడ్ తో పాటు పలువురు మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ

**ఖమ్మం ఆగష్టు 05 (అక్షరం న్యూస్)**

ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం చర్చించి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లాలో 7229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 6107 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 655 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని, 467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు నివేదిక అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రారంభం కాని 467 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మినహాయిస్తే ఖమ్మం జిల్లాలో 6762 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటాయని, వీటిలో 5630 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మిగిలిన 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు పటిష్ట చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి**
**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**8వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ**

**ఏదులాపురంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి 110 కోట్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపల్ ప్రాంతంలో పర్యటించి పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం ఆగష్టు 05 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం ఏదులాపురం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో 1వ, 59వ, 60వ డివిజన్ లలో 8వ తరగతి చదివే ఆడ పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది పాలేరు నియోజక వర్గంలోని 8 నుంచి 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు సైకిల్స్ పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం 8వ తరగతి వచ్చిన బాలికలకు, ఇంటర్ ప్రభుత్వ కళాశాలల్లో కొత్తగా చేరిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 3 డివిజన్ కలుపుకుని 191 సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. డ్రాప్ ఔట్ తగ్గాలని, బాలికల



విద్య ప్రోత్సహించాలని వ్యక్తిగతంగా ట్రస్ట్ నుంచి అందిస్తున్నామని అన్నారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు కొవ్వొత్తుల కరిగి పోతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మనల్ని చదివిస్తున్న అమ్మా, నాన్నలను గుర్తు చేసుకుంటూ మనం పెట్టుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. గతంలో గురుకులాల్లో పిల్లలకు సరైన ఆహారం పెట్టలేదని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా గురుకులాల దుస్థితి చూసి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని అన్నారు. విద్యార్దులలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి జీవనోపాధి కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసామని తెలిపారు. పాలేరు నియోజక వర్గంలో 46 కోట్లతో ఐటిఐ మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తిరుమలాయ పాలెం లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఏదులాపురంలో గత ప్రభుత్వం పేరుకు జేఎన్టియూ కళాశాల మంజూరు చేస్తే మన ప్రభుత్వం రాగానే మొదటి విడత 110 కోట్లు మంజూరు చేసామని, త్వరలో ఈ పనులు పూర్తి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 200 కోట్లతో 3 వేలకు పైగా పిల్లలు చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేసుకున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ, నూతనంగా మెగా డి.ఎస్సీ ద్వారా 11 వేల ఉపాధ్యాయులను ఇందిరమ్మ ప్రభుత్వం నియమించిందని, అంతేకాకుండా 30 వేలమంది టీచర్ల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు 191 సైకిల్స్ మంత్రి చేతుల మీదుగా అందుకుంటున్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత అందిస్తుందని అన్నారు. మన ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్ లను అన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి ప్రఖ్యాత కంపెనీలతో టై అప్ చేసుకొని ల్యాబ్స్ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యత ఉండే విధంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం వండే సమయంలో పొగ రాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వంట జరిగేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జూన్ 12న పాఠ్యాంశాలు వరకు బుక్స్ సంబంధించిన పుస్తకాలు పూర్తి స్థాయిలో అందించామని అన్నారు. ప్రైవేట్ కు దీటుగా మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. పిల్లలు బాగా చదువుకుని పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి నాగ పద్మజ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంఇఓ శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురి చూపు సజీవం..!

**- గుండెపోటుతో ముగ్గురు వ్యక్తులు మృతి - ముగ్గురి నేత్రాలను దానం చేసిన కుటుంబాలు**

**- అభినందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**


**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో సోమవారం రాత్రి వేర్వేరుగా ముగ్గురు వ్యక్తులు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన ఆ మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది. కుటుంబ పెద్దను కోల్పోయిన దుఃఖంలో కూడా.. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ మూడు కుటుంబాలు మృతి చెందిన ముగ్గురి నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఇద్దరికి వెలుగులు ప్రసాదించిన మృతుల కుటుంబాలను వేర్వేరుగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తోపాటు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభినందించారు.

లిసీనియర్ హార్డ్వేర్ వ్యాపారి చూపు.. ఇద్దరికి వెలుగులు...లి ్యుుుుుుుుుుుుుుుుుు

- గోదావరిఖని దుర్గానగర్ లోని రమాదేవి అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న సీనియర్ వ్యాపారి అమృత్ లాల్ చౌడ (78) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందాడు. స్థానిక లక్ష్మీ నగర్ లోని బులియన్ మార్కెట్ సమీపంలో హార్డ్వేర్ దుకాణాన్ని అమృత్ లాల్ చౌడ నిర్వహిస్తున్నారు. గత 55 ఏళ్లుగా హార్డ్వేర్ వ్యాపారం నిర్వహిస్తున్న అమృత్ లాల్ చౌడ స్థానికంగా అందరికీ సుపరిచితులు. గత వారం రోజులుగా అనారోగ్య సమస్యలతో ఇంట్లోనే ఉంటున్న అమృత్ లాల్ చౌడ, సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఇద్దరికి చూపును ప్రసాధించడానికి మృతుని కుమారుడు, కోడలు జయప్రకాష్ చౌడ - కవిత, మనమండ్లు కౌశల్, నివేద్ అంగీకారం తెలిపారు. దీంతో రామగుండం లయన్స్, స్ఫూర్తి క్లబ్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా మృతునికి పలువురు నివాళు లర్పించారు. దుర్గానగర్ లే అవుట్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు తూముల రాజశేఖర్, లయన్స్ క్లబ్ రీజినల్ ఛైర్మెన్ కజాంపురం రాజేందర్, స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్, కార్యదర్శి కల్లూరు విజేందర్, జోన్ ఛైర్మెన్ నార్ల ప్రసాద్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

### లిఎస్ఎంఎస్ ప్లాంట్ స్టేనో నేత్రాలు దానం..

- గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన తాండూరి శ్రీనివాస్(49) అనే యువకుడు, సింగరేణి సంస్థకు చెందిన ఎస్ఎంఎస్ ప్లాంట్ లో స్టేనో గా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి ఛాతీలో నొప్పిగా ఉందంటూ కుప్పకూలి పడిపోయిన శ్రీనివాస్ ను, కుటుంబ సభ్యులు హుటాహుటిన గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. శ్రీనివాస్ నేత్రాలను దానం చేస్తే, ఇద్దరికి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్ అవగాహన కల్పించారు. విషాదంలో కూడా శ్రీనివాస్ నేత్రాలను దానం చేయడానికి భార్య ఝాన్సీరాణి, కుమారులు అనూష్, ఆదిత్య అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు మృతుడు దగ్గరి బంధువు కావడంతో, హైదరాబాద్ నుంచి హుటాహుటిన తరలివచ్చారు. మంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. తాజా మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా, సదాశయ ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, అర్జీ- 3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్, మేనేజర్ శరవసన్, కాంట్రాక్టర్, సూపర్వైజర్ శ్రీనివాస్ రావు, సతీష్, సలీం, తదితరులు కూడా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



### సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి నేత్రదానం..

- ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన వేల్పుల సాయిలు(70) అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి, సోమవారం రాత్రి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందాడు. సాయిలు నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు కంటి చూపు వస్తుందని, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రతినిధి యోగేష్ అవగాహన కల్పించారు. దుఃఖంలో కూడా సమాజ హితం కోసం సాయిలు నేత్రాలను దానం చేయడానికి భార్య ఓదేమ్మ, వ్యవసాయం చేసే పెద్ద కొడుకు కుమారస్వామి, సింగరేణి ఓసీపీ- 2 ఇంజినీర్ గా పని చేస్తున్న చిన్న కొడుకు మల్లికార్జున్, కూతురు సరిత అంగీకారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించారు.

### అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు..

- గుండెపోటుతో మృతి చెందిన ముగ్గురి నేత్రాలను దానం చేసి, ఆరుగురు అంధులకు వెలుగులు ప్రసాదించిన మృతుల కుటుంబాలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్, జోన్ ఛైర్మెన్ పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.



# రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు వివేకానంద విద్యార్థులు




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)ఆగస్టు 5, అక్షరం న్యూస్.**
రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు వివేకానంద పాఠశాల,కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు వివేకానంద విద్యాసంస్థల యజమాన్యం ఒక ప్రకటన లో తెలిపారు. గతం లో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్ జావలిన్ త్రో పోటీలో విజ్ఞ, సంజన, మనోజ్ కుమార్, శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించడం తో ఆగస్టు 7 తేదీన జనగాం లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ జావలిన్ త్రో పోటీలకు ఎంపికయ్యారు. వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ భూసారపు రవీందర్, చైర్మన్ భూసారపు బాలకిషన్, డైరెక్టర్ ఉమారాణి, సుజాత కళాశాల ప్రిన్సిపాల్ బి. సాయి కుమార్ రాష్ట్రస్థాయి ఎంపిక పై హర్షం వ్యక్తం చేసి క్రీఢ కారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయి కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకి ఆర్థిక సహాయం




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)ఆగస్టు 5, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామానికి చెందిన అవినాష్ అనే యువకుడికి టాలి ప్రైమ్ అనే టెక్నికల్ కోర్సు తో పాటు మరో కోర్సు కోసం తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ తరఫున తాళ్లపల్లి మనోజ్ ఆర్థిక సహాయం అందించారు. పెద కుటుంభం కారణంగా కోర్సు చేయడానికి యువకుడి ఆర్థిక ఇబ్బందుల గురించి శ్రీపతి రాజు గౌడ్ ద్వారా తెలుసుకుని, సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుకి, మా సహాయం ఎప్పుడూ ఉంటుందని గత 6 సంవత్సరాలుగా జిల్లా లో నిరుపేద ప్రజలకు విద్యా వైద్యం, క్రీడలు, పెళ్లి లకు తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.

# వందరోజుల ప్రణాళిక లో సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు . వినోభా నగర్ లోని సామాజిక మరుగు దొడ్ల ఆవరణ పరిశుభ్రం చేశారు. గాంధీ నగర్లో మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు. ఆస్తి పన్ను మధింపు చేయడంలో భాగంగా రెవెన్యూ విభాగం సిబ్బంది కొత్త ఇండ్లు , పునః నిర్మాణ ఇళ్ల కొలతలు తీసుకున్నారు. పన్ను బకాయలు చెల్లించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి రెవెన్యూ అధికారి ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# 11 ఏళ్ల మోది పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి

## బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పిలుపు

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 5/అక్షరం న్యూస్ :-**
మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఆగస్టు 05 న మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమష్ ఆద్వర్యంలో కేసముద్రం స్టేషన్ లోని 56 వ బూత్ అధ్యక్షుడు సింగంశెట్టి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన ఇంటింటికి బిజెపి%-%ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమానికి ముఖ్య తిధిగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మెన్,మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు పాల్గొన్నారు.ఈ సందర్భముగా ధర్మారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజయాలను, ఇంటింటికి బిజెపి%-%ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కలిసి వివరించాలని అన్నారు.గత 11 సంవత్సరాలుగా, కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రాథమిక పారిశుధ్యం నుండి అంతరిక్ష పరిశోధన వరకు బహుళ రంగాలలో ముందుకు సాగిందని ధర్మారావు చెప్పారు ప్రతి ఇంటికి వెళ్లి నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని,చేపట్టిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతీ బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇళ్లను సందర్శించి,ప్రధాని మోదీ సందేశం అందించాలనన్నారు. మద్దతు తెలిపేందుకు 92400 15366 మిస్డ్ కాల్ నంబర్ ప్రజలకు అందుబాటులో ఉందన్నారు అలాగే రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించేలని కార్యకర్తలను కోరారు."గత దశాబ్దంలో వ్యవసాయం,పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ లు,రైల్వేలు, రోడ్డు మార్గాలు మరియు సాంకేతికత వంటి వివిధ రంగాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని నేను నొక్కి చెప్పాను. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో,



కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు ప్రాజెక్టులు అర్హులైన జనాభాకు చేరేలా,అట్టడుగు స్థాయి అభివృద్ధికి మరియు అందరి సాధికారతకు దోహదపడేలా కార్యకర్తలు నిర్వహించాలని అన్నారు . గడపగడపకూ బిజెపి సందేశాన్ని చేరవేస్తూ బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు.

గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను వివరిస్తూ పండ్ల వ్యాపారులను కలసి యుపీఐ పేమెంట్స్ ఎలా జరుగుతుంది అని వివరిస్తూ,ముద్ర లోన్ల లబ్ధిదారులును కలసి వివరాలు తెలుసుకున్నారు వారికి మోడీ ప్రభుత్వ విజయాల కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.తెలంగాణ ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరడం జరిగింది.పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పాలనలో సాధించిన ప్రగతిని,చేపట్టిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి చేపట్టిన కార్యాచరణగా తెలిపారు.ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజురామచంద్రరావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి,మండల అధ్యక్షులు,ఉప్పునూతుల, రమేష్,మండల ప్రధాన కార్యదర్శిలు,బోగోజు నాగేశ్వర చారి,భువనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు, కొండపల్లి మహేందర్ రెడ్డి, చలగోల వెంకటేష్, నాగనబోయిన చంద్రకళ, మండల నాయకుల గాంతి వెంకట్ రెడ్డి,దళిత్ మోర్చా నాయకుల పూర్ణకంటి భాస్కర్,సీనియర్ నాయకుల మల్యాల రాములు,మంగ వెంకన్న,సింగంశెట్టి మధు, పోలేపల్లి సంపత్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య,బండి వెంకన్న జంగిటి అనిల్, మందుల ప్రభాకర్,బానోత్ సంపత్, జాటోత్ నరేష్, దొంతరబోయిన భరత్,జుజ్జురి వీరభద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంట జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 5/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్,ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,తరాల సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, ఎండీ నవాజ్ అహ్మద్,కమల్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,మాజీ వార్డు మెంబర్ బాలు, ఎండీ, ఎలేందర్,రాజేష్,పిల్లి రమేష్, బోడా విక్కి,శ్రీనివాస్,జల్లంపల్లి శ్రీనివాస్, ఎండీ అలీమ్,సేవల్, భదవత్ శంకర్, ఆంగోత్ బాల, బాధ్య నాయక్, ఉప్పునూతల,శ్రీను,కోదండ పాణి, కళాధర్,ఎండీ సమీర్, కాట్రేవుల హరికృష్ణ,రాకేష్, అఖిల్,సంతోష్, సేవల్,చందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా పాలు వద్దు– తల్లిపాలే ముద్దు

### పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలు

### ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 5/అక్షరం న్యూస్ :**

–మండలంలోని క్యాంపు తండా గ్రామపంచాయతీ పరిధి మాత్రు తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్ తిరునగరి వాణి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ. పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలని ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి వారం రోజుల పాటు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తల్లి బిడ్డకు ముర్రు పాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి శిశువుకు రోగాలు దరిచేరవని సరైన అవగాహన లేని కారణంగా ముర్రు పాలు బిడ్డకు తాపించకపోవడంతో త్వరగా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుందని బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసకృతులు, విటమిన్–ఏ సమృద్ధిగా ఉంటాయని పిల్లలకు అస్తమా మలబద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు అని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి రక్తస్రావం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తిరునగరి వాణి,పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్ బాలింతలలు,అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ కి శాలువతో సన్మానించిన ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కలంబా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఢిల్లీ లో ఇంద్రభవన్ లోఅల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆల్కలంబా ను రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మహిళా కాంగ్రెస్ అభివృద్ధి దిశగా చర్చలు జరిపారు. వీలైనంతమంది మహిళలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మహిళాభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. సాధ్యమైనంత వరకు మహిళలకు న్యాయం చేయాలని ఆమె సూచించారు. పార్టీ కమిటీలలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు శాలువాతో సన్మానించారు.

# ఒకేషనల్ గ్రూపులు అంటే ఎందుకంత చులకనా?

### ఒకేషనల్ గ్రూప్ ని అందులో చదివే విద్యార్థులను అవమానించిన చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి కొట్టి నవీన్. బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి ఎస్ ఎఫ్ ఐ) చర్ల మండల అధ్యక్షులు



**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల ఆగస్టు 5/ అక్షరం న్యూస్**

– కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద బి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఒకేషనల్ గ్రూపులను ఆ గ్రూపులో చదివే విద్యార్థులను పనికిమాలిన వాళ్లు అని అవమానించిన చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ చర్ల మండల అధ్యక్షులు కొట్టే నవీన్ మాట్లాడుతూ కాలేజీ లోని ఒక విద్యార్థి నీ ఈ టీ గ్రూపు కు చేంజ్ చేయాలని కోరగా గ్రూపు చేంజ్ చేయకపోగా ఆ ఒకేషనల్ గ్రూపులన్నీ పనికిమాలిన గ్రూపులని ఆ గ్రూపులో చదువుతున్న విద్యార్థులు మెరిట్ స్టూడెంట్స్ కాదని చదువు రానివారు మాత్రమే ఆ గ్రూపులో చేరతారని బిలో యావరేజ్ స్టూడెంట్స్ మాత్రమే ఆ గ్రూపులో ఉంటారని ఆ గ్రూపుల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని అనడం ఆశ్చర్యకరమని అన్నారు. అవి చెత్త గ్రూపులని కమిషనర్ కూడా మాతో అంటున్నాడని అన్నారు. ఒక బాధ్యత గల పోస్టులో ఉండి తన కాలేజీలో ఉన్నటువంటి ఒకేషనల్ కోర్సుని మంచి గ్రూపు కాదని చెప్పడం అత్యంత దుర్మార్గమని అన్నారు. విద్యార్థులను అదేవిధంగా ఆ గ్రూపుకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులను కూడా ఘోరంగా అవమానించినట్లేనని మండిపడ్డారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని సంబంధిత ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులను ఉపాధ్యాయులను అవమాన భారం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఖచ్చితంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఎం ఎల్ నారాయణ బి ఎస్ ఎఫ్ ఐ చర్ల మండలం నాయకులు నీలం సంతోష్ కుమార్ కట్ట రాజేష్ ప్రతాప్ రెడ్డి బాలు, జగదీష్, సాయి సుజిత్ , భగత్ సింగ్, ధనుష్ తేజ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ సెక్రటరీ లకు నోటీసులు జారీ చేసిన కలెక్టర్ జితిష్ వి పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల ఆగస్టు 5/ అక్షరం న్యూస్::**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలై మాసంలో (నెలలో) నలబై రెండు మంది పంచాయతీ సెక్రటరీలు విధులకు హాజరు కాకుండా హాజరైనట్టు గా ( ఫేక్ అటెండెన్స్) వేసుకున్నాందుకు గాను నలబై రెండు మంది పంచాయతీ సెక్రెటరీ లకు జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ నోటిసులు జారీ చేశారు. అందులో చర్ల మండలంలోని ఇద్దరూ సెక్రటరీ లు ఉన్నారు. సి కత్తిగూడెం సెక్రటరీ గగులోతు రాంబాబు కుదునూరు సెక్రటరీ భూక్యా శరత్ బాబు లకు నోటిసులు జారీ చేశారు. పంచాయతీ సెక్రటరీ లు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లైతే కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఈ నోటీసుల ద్వారా నిరూపితమైనది.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి సమక్షంలోనే భగ్గుమన్న వర్గపోరు

### పెద్దపల్లి బిజెపి రెండు వర్గాల మధ్య ఘర్షణ



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 05 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని బిజెపిలో వర్గపోరు మరోసారి భగ్గుమంది. సాక్షాత్తు ఆ ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలోనే కమలం శ్రేణులు తన్నుకోవడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పెద్దపల్లిలో జరుగు ముఖ్య కార్యకర్త సమావేశానికి వస్తున్న సందర్భంగా మంగళవారం బిజెపి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై పెద్దపల్లి కమాన్ వద్ద గజమాలతో స్వాగతం పలికారు ఈ నేపథ్యంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్సెస్ దుగ్యాల ప్రదీప్ కుమార్ రెండు వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రచార వాహనం దిగిపోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పరస్పరం దాడులు చేసుకున్నారు పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీలో కొద్దిరోజులుగా వర్గ పోరు సాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఎదుటే మారో రెండు వర్గాల మధ్య వర్గ పోరు జరిగి నాయకులు, కార్యకర్తలు మరో సారి వర్గపోరు బయటపడింది అక్కడే ఉన్న సీఐ ప్రవీణ్ కుమార్ కార్యకర్తలను వారించి రెండు వర్గాలను శాంతింపజేశారు బిజెపి తన్నులాట పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించింది రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలోనే గ్రూప్ తగాదాలు తలెత్తడంతో కొంత అవమానానికి గురైనట్లు కనబడింది స్వాగతం తెలిపే క్రమంలో ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున మనస్పర్ధలు వచ్చి తన్నుకునే స్థాయికి చేరడం బిజెపి శ్రేణుల్లో కొంత నిరాశను నింపింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, తదితరులు పాల్గొన్నారు

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలి

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిలిగర్రెపల్లి పి.హెచ్.సి, రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ఆగస్టు–05 అక్షరం న్యూస్**

రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అన్నారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి లిసుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీలి చేశారు. ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని అన్నారు. గర్రెపల్లి పి.హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు 3 రోజులలో చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సిందూజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై పోరాడుతున్న సిఐటియును చేరికలతో బలపరుస్తున్న కార్మికులు

## తుమ్మల రాజారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కార్మికుల చేరికలతో బలపడుతుందని తుమ్మల రాజ రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆర్జీవన్ ఎస్%ఞ%పిసి కార్మిక సోదరులు సిఐటియు లో చేరేందుకు ఆఫీస్ కు రావడం సంతోషకరమని తుమ్మల రాజా రెడ్డి గారు తెలియజేశారు. యూనియన్ లో చేరేందుకు స్వచ్ఛందంగా వచ్చిన ఎస్%ఞ%పిసి సోదరులకు సీఐటీయూ నాయకులు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సింగరేణి వ్యాప్తంగా బలపడుతుందని, గత నెలలో మందమర్రి బ్రాంచ్ లో వివిధ గనులలో పెద్ద ఎత్తున కార్మికులు చేరుతున్నారని మరింత మంది కార్మికులు భవిష్యత్తులో చేరేందుకు సిద్ధమవుతున్నారని, ఈరోజు జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశంలో యూనియన్ లో చేరేందుకు ముందుకు వచ్చిన సోదరులందరికీ అభినందనలు తెలియజేస్తూ నిరంతరం సిఐటియు వారికి అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు, యూనియన్ లో చేరిన ఎస్%ఞ%పీసీ కే సమ్మయ్య, జి స్వర్ణాకర్, పూర్ణచందర్ ఎలక్ట్రిషన్ %+ఎన%-11 ఇంక్లైన్, రామగిరి శ్రీనివాస్, ఎస్-పిసి అర్జీ-3 ఉద్యోగస్తులను. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, తుమ్మల రాజారెడ్డి, ఎస్ నాగరాజు గోపాల్, ఎరవెల్లి ముత్యంరావు గార్లు, యూనియన్ కండువాలు కప్పి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఆర్జీత్రీ బ్రాంచ్ సెక్రటరీ డి. కొమరయ్య, ఎస్%ఞ%పిసి పిట్ సెక్రటరీ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎస్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరుతో కోట్లు కొల్లగొట్టి..

## కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద టిఆర్ఎస్ నేతలు పాత డ్రామా ఆడుతున్నారు...



### మంత్రి లక్ష్మణ్ కుమార్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన టిఆర్ఎస్ నేతలు కన్నె పెల్లి పంప్ హౌస్ వద్ద పాత డ్రామా ఆడుతున్నారని రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. మంగళవారం తిలక్ నగర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ "నిన్నటి రోజున కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద బీఆర్ఎస్ నేతలు మళ్లీ పాత డ్రామాలను ఆడే ప్రయత్నం చేస్తున్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి, కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డవారు నేడు మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అవినీతి**

మంత్రి అడ్లూరి తెలిపారు, ప్రాజెక్ట్‌లో ఏర్పడిన అనేక లోపాలను దేశస్థాయిలో నిపుణులైన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెల్లడించిందని, వారు అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్ట్ పనితీరు నేరుగా ప్రశ్నార్థకమై, నీటిని తప్పించడమే దీనికి నిదర్శనమని వివరించారు.

జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ అవినీతి ప్రజలకు బహిర్గతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

అంతేకాదు, "ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఏ మేర సాగునీరు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు ఖచ్చితంగా చెప్పగలరా?" అంటూ బీఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు.

రైతుల పక్షాన కాంగ్రెస్ పాలన

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. కేవలం 9 రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా పథకంగా పంపిణీ, రెండు లక్షల రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో పాడి ధాన్యం కొనుగోలు, సన్నల కోసం ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్, ఇలా అనేక పథకాలతో రైతు క్షేమానికి అంకితమై ఉన్నామని తెలియజేశారు.

**విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు**

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్, నాయకులు బొమ్మక రాజేష్, సింహాచలం, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, నాయకులు మంద రమేష్, దేవిడ్, నర్సోజీ, మట్ట శివ, ఓంకార్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)ఆగస్టు 5, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ ను మంగళవారం రోజు డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సందర్శించారు. అందులో భాగంగా మోడల్ స్కూల్ స్వచ్ఛత పరిశుభ్రతను పరిశీలించారు. ఉపాధ్యాయుల డైరీ, ఉపాధ్యాయుల బోధన తో పాటు విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో మమేకమై విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సూచనలు ఇచ్చారు. స్వచ్ఛత పరిశుభ్రత, టాయిలెట్స్ పరిశుభ్రత పై ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య ను అభినందించారు

# టీవీ ప్రసారాల్లో సైరన్‌లు వాడొద్దు..

## మీడియా సంస్థలకు కేంద్రం ఆదేశాలు



భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ భారత ప్రభుత్వం మీడియా సంస్థలకు ఒక ముఖ్యమైన సూచన చేసింది. టీవీ ప్రసారాల్లో ఎయిర్ రైడ్ (వైమానిక దాడి) సైరన్ల శబ్దాలను ఉపయోగించవద్దని కోరింది. పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను (%ంఆఱ%ఞఱఱ ఆఱఱఆఱఆఱం%) వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని.. సైరన్‌లను ఉపయోగించి ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు తలెత్తకుండా చూడాలని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ మరియు హోమ్ గార్డ్స్ ఈ మేరకు ఒక సలహా జారీ చేసింది. 1968 నాటి సివిల్ డిఫెన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు మినహా ఇతర వార్తా ప్రసారాలలో ఈ సైరన్ శబ్దాలను వాడవద్దని అన్ని మీడియా ఛానళ్లకు ఆదేశాలు జారీ చేసింది.సాధారణంగా వార్తా కార్యక్రమాల్లో ఇలాంటి సైరన్ శబ్దాలను ఉపయోగిస్తే, ప్రజలు వాటిని అలవాటుగా తీసుకునే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా నిజమైన వైమానిక దాడి జరిగినప్పుడు కూడా అది సాధారణ విషయమని భావించి అప్రమత్తంగా ఉండకపోవచ్చని హెచ్చరించింది.ప్రస్తుతం భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ సూచనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొన్ని వార్తా ఛానళ్లు ఉద్రిక్తతను మరింతగా చూపించేందుకు తమ ప్రసారాల్లో ఇలాంటి భయానకమైన శబ్దాలను వాడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కేవలం అవగాహన కార్యక్రమాల కోసమే సైరన్ శబ్దాలను ఉపయోగించాలని ప్రభుత్వం కోరింది. తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలని కూడా సూచించింది.

# అన్నదాతకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన రైతులకు వరంగా మారనుంది. రైతులు వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం చేసుకున్న వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజనను తీసుకువచ్చింది. వృద్ధాప్యంలోకి వచ్చాక చాలామంది రైతులకు ఎలాంటి ఆదాయవనరులు ఉండవు. ఈ నేపథ్యంలో వయస్సు పైబడిన చిన్న, సన్నకారు రైతులకు అండగా ఉండేందుకు కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం కింద 60 ఏళ్లు నిండాక రైతులకు ప్రతీ నెల మూడు వేల రూపాయల చొప్పున పింఛన్ జీవితకాలం అందుతుంది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు ఈ పథకంలో చేరేందుకు అర్హులు. భూ రికార్డుల్లో తమ పేరు ఉండి రెండు హెక్టార్ల వరకు సాగు చేసేందుకు వీలుగా భూమి ఉన్న వారు ఈ పథకం కింద పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఎప్పుడు నమోదు చేసుకున్నా పెన్షన్ 60 ఏళ్లు దాటాకే వస్తుంది. నేషనల్ స్కీం, ఈఎస్ఐ స్కీం, ఈపీఎఫ్‌వో పరిధిలో ఉన్నవారు, ఏదైనా ఇతర చట్టబద్ధ సామాజిక భద్రతా పథకాల పరిధిలో ఉన్నవారు, ఉన్నత ఆర్థికస్థితి కలిగినవారు, ట్యాక్స్ పరిధిలో ఉన్నవారు, ట్యాక్స్ పేయర్స్ ఈ పథకానికి అర్హులు కారు. ఈ పింఛన్ అందేవరకు కొంత ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పథకంలో చేరే వారి వయస్సును బట్టి ప్రీమియం ఉంటుంది. రైతు చెల్లించినంతే ప్రభుత్వం కూడా తన వంతుగా బీమా కంపెనీకి నగదు జమచేస్తుంది. 18 నుంచి 40 ఏళ్ల వయస్సు లోపు రైతులు ఈ పథకానికి అర్హులు. ప్రతి నెలా 55 రూపాయల నుంచి 200 రూపాయల వరకు ప్రీమియంను బ్యాంక్ ఖాతా నుంచి చెల్లించాల్సి ఉంటుంది. రైతు చెల్లించిన ప్రీమియం మొత్తానికి కేంద్ర ప్రభుత్వం సమానంగా చెల్లిస్తుంది. రైతు 55 రూపాయలు జమ చేస్తే ప్రతీనెల 110 రూపాయలు జమ అవుతుంది. 20 నుంచి 25 ఏళ్ల వయస్సు గల రైతులు 61 రూపాయలు, 30 ఏళ్ల వారికి 105 రూపాయలు, 35 ఏళ్ల వారికి 150 రూపాయలు, 40 ఏళ్ల వారికి 200 రూపాయలు ఉంటుంది. రైతు మరణిస్తే భార్య ఈ పథకాన్ని కొనసాగించవచ్చు. 60 ఏళ్ల తర్వాత రైతు మరణిస్తే భార్యకు 1500 రూపాయల పింఛన్ వస్తుంది. రైతు ఫొటో, నివాస, ధ్రువీకరణపత్రం, సాగుభూమి, ఆదాయం వంటి వివరాలు, పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. పీఎం కిసాన్ మాన్‌ధన్ లబ్ధిదారులు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎంసీ) పీఎం కిసాన్ సీఎం కేఎంవై పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రైతు మొదట తన ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్లపై నిషేధం




**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్లు సీపీ వెల్లడించారు.

భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్లు సీపీ వెల్లడించారు. డ్రోన్ల వినియోగంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై కూడా నిషేధం విధించినట్లు హైదరాబాద్ సీపీ మహంతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. ఆకస్మిక శబ్దాలు, భారీ ధ్వనులతో ప్రజలు భయభ్రాంతులకు గురి చేయవద్దని సూచించారు. ఈ నిబంధనలను ప్రజలందరూ అర్థం చేసుకుని పాటించాలని, ఒకవేళ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# రెడ్‌మీ కొత్త వైఫై ట్యాబ్.. రూ.20 వేలకే రోబో వాక్యూమ్ క్లీనర్



'స్మార్టర్ లివింగ్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో షావోమి పలు కొత్త ప్రొడక్ట్‌లను విడుదల చేసింది. వీటిలో రెడ్‌మీ ప్యాడ్ ఎస్‌ఈ, బడ్స్ 5ఏ, రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10, గార్మెంట్ స్టీమర్ ఉన్నాయి.ప్యాడ్ ప్రారంభ ధర రూ.12,999 కాగా.. స్టీమర్ రూ.2,299 నుంచి లభిస్తోంది. ఆయా డివైజ్‌ల ఫీచర్లు, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..!ఈ ప్యాడ్‌ను 11 అంగుళాల ఎల్‌సీడీ డిప్‌స్లేతో తీసుకొచ్చారు. 6ఎన్‌ఎం ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 680 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఎంఐయూఐ ప్యాడ్ 14 సిస్టమ్‌తో పని చేస్తుంది. వెనక 8ఎంపీ, ముందు 5ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 10వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 8,000 ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. దీంట్లో మూడు వేరియంట్లు ఉన్నాయి. 4జీబీం128జీబీ ధర రూ.12,999, 6జీబీం128జీబీ ధర రూ.13,999, 8జీబీం128జీబీ ధర రూ.14,999. లాంచింగ్ సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోలు చేసేవారికి రూ.1,000 తక్షణ రాయితీ ఇస్తున్నారు. గ్రాఫైట్ గ్రే, లావెండర్ పర్పుల్, మింట్ గ్రీన్ రంగుల్లో ఇది అందుబాటులో ఉంది. ఏప్రిల్ 24 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10..శుభ్రం చేయాలనుకున్న ఏరియాను అత్యంత కచ్చితత్వంతో మ్యాప్ చేసేలా రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10లో అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను పొందుపర్చారు. జిగ్‌జాగ్, వై ఆకారపు రూట్లలోనూ క్లీన్ చేసేలా దీన్ని రూపొందించారు. మొండి మరకలు, చెత్తను సైతం శుభ్రం చేసేలా 4000%ఖు% టర్బో సక్షన్ పవర్‌తో ఇది పని చేస్తుంది. లాంచ్ సందర్భంగా రూ.1,000 రాయితీతో కలిపి దీన్ని రూ.19,999 ప్రత్యేక ధర వద్ద కొనుగోలు చేయొచ్చు. మే 6 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.రెడ్‌మీ బడ్స్ 5ఏ ధర, ఫీచర్లు..రెడ్‌మీ బడ్స్ 5ఏ 25 డెసిబుల్స్ వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో వస్తోంది. 12 ఎంఎం డ్రైవర్స్‌తో వస్తోన్న ఈ బడ్స్ బ్లూటూత్ 5.4 కనెక్టివిటీతో పనిచేస్తుంది. గూగుల్ ఫాస్ట్ పెయిర్ ఫీచర్ ఉంది. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే కేస్‌తో కలిపి 30 గంటల వరకు పని చేస్తుంది. 10 నిమిషాలు ఛార్జ్ చేస్తే 90 నిమిషాల ప్లేటైమ్ ఉంటుందని కంపెనీ తెలిపింది. వీటి ధర రూ.1,499. ఏప్రిల్ 29 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.గార్మెంట్ స్టీమర్.. 1,300 వాట్ పవర్‌తో షావోమి కొత్త గార్మెంట్ స్టీమర్‌ను తీసుకొచ్చింది. నిమిషానికి 24 గ్రాముల స్టీమ్‌ను స్థిరంగా విడుదల చేస్తుందని కంపెనీ తెలిపింది. అన్ని రకాల దుస్తుల ముడతలను తొలగించగలదని పేర్కొంది. 26 సెకన్లలోనే వేడెక్కుతుందని తెలిపింది. రూ.2,299 ధర వద్ద ఇది లభిస్తోంది. మే 6 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షావోమి రిటైల్ స్టోర్లలో దొరుకుతాయి.

# వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు!



ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ తన ప్లాట్‌ఫామ్‌ను ఆల్-ఇన్-వన్‌గా రూపుదిద్దేందుకు ప్రయత్నిస్తోంది. ఆ దిశగా కొత్త కొత్త ఫీచర్లు జోడిస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదుపాయాన్ని తీసుకొచ్చిన ఈ యాప్.. మరో కొత్త ఫీచర్‌కు సిద్ధమవుతోంది. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు, వీడియోలు, ఫైల్స్‌ను షేర్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. అంటే ఇకపై నెట్‌వర్క్‌తో సంబంధం లేకున్నా మీ డాక్యుమెంట్లను పంపించొచ్చన్నమాట.సాధారణంగా నెట్‌వర్క్ సదుపాయం లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్‌ఇట్, నియర్ బై షేర్ వంటి అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, సినిమాలు పంపిస్తుంటారు. అచ్చం ఆ తరహా సేవల్నే వాట్సప్ అందుబాటులోకి తేనుంది. దీనివల్ల ఎటువంటి ప్రత్యేక యాప్ వినియోగించాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లను మరింత వేగంగా సురక్షితంగా పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడనుంది. ఈ ఫీచర్ ఎనేబల్ చేసుకోవాలంటే వాట్సప్ సిస్టమ్ ఫైల్, ఫొటోల గ్యాలరీ యాక్సెస్ లాంటి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.మీరు పంపించాలనుకుంటున్న వ్యక్తి మొబైల్ బ్లూటూత్ కనెక్ట్ అయ్యేంత దగ్గర్లో ఉంటేనే ఆఫ్‌లైన్ షేరింగ్‌కు వీలవుతుంది. బ్లూటూత్ ఆన్ చేసి దగ్గర్లోని వాట్సప్ యూజర్ పరికరాన్ని గుర్తించి ఫైల్ సెండ్ చేయాలి. అవతలి వ్యక్తి అనుమతి ఇస్తేనే ఈతరహా షేరింగ్ సాధ్యమవుతుంది. వద్దనుకుంటే ఆఫ్ చేసే సదుపాయం కూడా ఉంది. వాట్సప్ ద్వారా వివిధ రకాల ఫైల్స్‌ను పంపడాన్ని సులభతరం చేయడం కోసం ఈ ఫీచర్‌ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు వాట్సప్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందించే 'వాబీటా ఇన్ఫో' తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలోనే ఉంది. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి రానుంది.మరో కొత్త ఆప్షన్..వాట్సప్ మరో కొత్త ఫీచర్‌పై పని చేస్తోంది. చాట్ లిస్ట్‌లో ఫేవరెట్స్ అనే ఆప్షన్‌ను జోడించనుంది. మీకు ఇష్టమైన వ్యక్తుల్ని ఇందులో యాడ్ చేసుకోవచ్చు. ఇకపై మీరు తరచూ చాట్ చేసేవారు, నచ్చిన వాళ్ల కోసం కాంటాక్ట్స్ మొత్తం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఈ ఫీచర్ కూడా టెస్టింగ్ దశలోనే ఉందని, త్వరలోనే బీటా యూజర్లకు అందుబాటులోకి రానుందని వాబీటా పేర్కొంది.

# బిజినెస్

## వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్లు రాణించాయి.ఉదయం ఓ మోస్తరు లాభాలు నమోదు చేసిన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం 74,048 పాయింట్ల వద్ద లాభాలలో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,688.31 – 74,059.89 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 89.83 పాయింట్ల లాభంతో 73,738.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.60 పాయింట్ల లాభంతో 22,368 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.33గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా రాణించాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లలో చాలావరకు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 87.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.బజాజ్ ఆటో లిమిటెడ్ తన ఎలక్ట్రిక్ వాహన విభాగమైన చేతక్ టెక్నాలజీ లిమిటెడ్‌కు అబ్రహం జోసెఫ్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న జోసెఫ్ ప్రస్తుతం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉన్నారు. పల్సర్, ప్లాటినా, సీటీ, బాక్సర్, డిస్కవర్, వి.అవెంజర్, డామినర్ వంటి పాపులర్ బ్రాండ్లు ఆయన నేతృత్వంలోనే రూపుదిద్దుకున్నాయి. ఇకపై చేతక్ ఈవీ బాధ్యతలను చూడనున్నారు. రామ్‌తిలక్ అనంతన్ బజాజ్ ఆటో లిమిటెడ్ సీటీఓగా వ్యవహరిస్తారు.

# బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే– శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే– పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే– మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30– 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో వినిపిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



# మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..



పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

# ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో– మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు– ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగించబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.



## సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన మ్రీనాల్ శ్రేష్ట ఐ ఏ ఎస్ ని మర్యాదపూర్వం కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు టిఎన్జీవోస్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 5 /అక్షరన్ న్యూస్ : నేడు టిఎన్జీవోస్ జనరల్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ రాష్ట్రకార్యవర్గ సభ్యులు వీరబాబు ఆధ్వర్యంలో నూతనంగా సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు అధికార బాధ్యతలు స్వీకరించిన మ్రీనాల్ శ్రేష్ట ఐ ఏ ఎస్ ని మర్యాదపూర్వం కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం రామయ్య సన్నిధిలో ఉద్యోగం చేయటం ఎంతో పూర్వజన్మ సుకృతం అని, ప్రథమ ఉద్యోగము సబ్ కలెక్టర్ ఆఫీస్ భద్రాచలం నందు పూర్వం చేసిన అనేకమంది అధికారులు నేడు అనేకమైన ఉన్నత హోదాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కొనసాగుతున్నారని తెలుపుతూ...తన అధికారానికి సబ్ కలెక్టర్ వన్నె తీసుకొస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట ఐ ఏ ఎస్ మాట్లాడుతూ, రామయ్య సన్నిధిలో మొదటగా ఉద్యోగం పొందటం ఎంతో సంతోషంగా ఉన్నదని, ఇటు ప్రజలకి అటు ఉద్యోగస్తులకి అందరికీ అందుబాటులో ఉంటూ... భద్రాచలం యొక్క అభివృద్ధికి పాటుపడతానని తెలుపుతూ టిఎన్జీవోస్ ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సెక్రటరీ పసుపర్తి అపర్ణ, రామాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ రవి శర్మ మాట్లాడుతూ భద్రాచలంలో ఉద్యోగ ధర్మం నిర్వర్తించటం ఎంతో గొప్పదని, ఆ భద్రాద్రి రాముడు ఆశీస్సులు అధికారులకు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా గాంధీ కృష్ణ అంజిబాబు ఏవో మోహన్ రావు, వెంకటరమణ ప్రమోద్ అన్వర్ తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాద్రి వాసి వి మల్లేష్



భద్రాద్రి కొతగూడెం /భద్రాచలం /ఆగష్టు 5 / అక్షరం న్యూస్ :కేరళలో ఆగస్టు 2 నుంచి ఆగస్టు 7 వరకు జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 105 కేజీల విభాగంలో స్క్వాట్స్ విభాగంలో 115 కేజీల బరువెత్తి బంగారు పతకము, బెంచ్ ప్రెస్ విభాగంలో 77.5 కేజీల బరువెత్తి బంగారు పతకము, డెడ్ లిఫ్ట్ విభాగంలో 135 కేజీల బరువెత్తి బంగారు పతకము, టోటల్గా ఈ మూడు మొత్తం కలిపి 327.5 కేజీల బరువెత్తి మరో బంగారు పతకం సాధించి ఈ తెలంగాణ రాష్ట్రానికి నాలుగు బంగారు పథకాలు అందించడం జరిగింది. గతంలో కూడా మల్లేష్ పలుమార్లు ఎన్నో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు ను ఈ తెలంగాణ రాష్ట్రానికి సాధించడం జరిగింది. ఈ గెలుపొందిన క్రీడాకారున్ని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జోసఫ్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి మరో జాతీయస్థాయి క్రీడాకారుడు డివి శంకర్రావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువు రాజకీయ నాయకులు, క్రీడాకారులు అందరూ అభినందించడం జరిగింది.

## పెన్షన్ల పెంపు సాధన కోసం ఆగస్టు 13న హైదరాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగష్టు-05(అక్షరం న్యూస్)

వికలాంగులు , ఆసరా పెన్షన్ దారుల కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో "మహాగర్జన" పేరుతో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనిముస్తాబాద్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పిస్)),అధ్యక్షులు కొమ్మెట రాజు పిలుపునిచ్చారు.మంగళవారం మొఱ్ఱుపూర్ గ్రామం లో పెన్షన్ల పెంపు సాధన కోసం ఆగస్టు 13న హైదరాబాద్‌లో భారీ సభను ఉందని, దాన్ని విజయవంతం చేయాలని పెన్షన్ దారుల ను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ రూ.4వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు, తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ.15 వేల పెన్షన్‌ను మంజూరు చేసి హామీ ఇచ్చిన రోజు నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాలవత్ రాజేందర్ నాయక్, కొమ్మెట ఎల్లయ్య, లంబాడి హక్కుల సమితి అధ్యక్షులు లకావత్ నర్సింలు, భూక్య రాంజీ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ రంగా కార్మికుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం..

- ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు
- 11న జరిగే చర్చలు ఫలించకుంటే నిర్వాదిక సమ్మె తప్పదు..
- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరయ్య.
- కార్మికుల పక్షాన నిలిచేది సిఐటియు మాత్రమే.
- ఆర్టిజన్ కార్మికులను కన్వెన్షన్ చేయకుంటే సమ్మెకు సిద్ధం
- టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ రాష్ట్ర కార్యదర్శి బొల్లి వెంకటరాజు.
- టిజి యు ఈ ఈ యు జిల్లా విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం.




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 5 /అక్షరం న్యూస్ : తెలంగాణ విద్యుత్ సంస్థలలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న దాదాపు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను హరాతలను బట్టి కన్వెన్షన్ చేయాలని లేనిపక్షంలో ఆర్టిజన్ కార్మికుల పక్షాన సమరశీల పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని గుప్త కనెక్షన్ ఫంక్షన్ హాల్ లో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఈశ్వర్ రావు పాల్గొని మాట్లాడారు. సంస్థలో రోజురోజుకీ వినియోగదారుల సంఖ్య పెరుగుతుందని పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య మాత్రం పెరగడం లేదని అన్నారు. ఈ ప్రభావంతో ఆర్టిజన్ కార్మికులతో పాటు శాశ్వత ఉద్యోగస్తులపై కూడా పని భారం విపరీతంగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సుమారు 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని గత పది నెలలుగా ఉద్యమాలు చేస్తున్న యాజమాన్యం గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. ఆర్టిజెన్స్ లను కన్వెన్షన్ చేయడం వల్ల ఇటు ప్రభుత్వంపై గాని సంస్థపై గాని అదనపు ఆర్థిక భారం పడదని తెలిసినా కావాలనే కక్షపూరితంగా వ్యవహరించి వారిని కన్వర్షన్ చేయకుండా మీనమేషాలు లెక్కబెడుతున్నారని ఆరోపించారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ఈ నెల 11వ తేదీన యాజమాన్యంతో జేఏసీ జరిపే చర్చలు సఫలం కానిపక్షంలో ఏ క్షణమైనా నిర్వాదిక సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యాలు ప్రభుత్వ పెద్దలపై పోరాటాలు చేయకపోతే ఏది సాధించలేమని ఈశ్వరరావు స్పష్టం చేశారు. ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ తోపాటు విద్యుత్ రంగాల్లో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగస్తులు ఇతర కార్మికుల సమస్యలపై సమస్యల పోరాటాలకు యూనియన్ సిద్ధంగా ఉందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### కార్మికుల పక్షాన నిలిచేది సిఐటియు మాత్రమే..బొల్లి వెంకటరాజు టీఎస్ ఎన్పీడీసీఎల్ రాష్ట్ర కార్యదర్శి.

1998లో విలేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయడంతో పాటు 2007లో విలేజ్ వర్కర్లను పర్మిట్ చేపించిన ఘనత సిఐటికే దక్కుతుందని గతంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు అనేక విజయాలు సాధించామని నిరంతరం కార్మికుల పక్షాన నిలిచేది ఒక సిఐటి మాత్రమేనని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బొల్లి వెంకటరావు తెలిపారు. ఆర్టిజన్ కార్మికులను కన్వెన్షన్ చేయకుంటే ఏ క్షణమైనా నిర్వాదిక సమ్మెకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమ్మెలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టిజన్ కార్మికులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. అంతేకాకుండా ఆర్టిజన్ కార్మికులతో పాటు కేటీపీఎస్ బీటీపీఎస్ లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు సైతం సమ్మెలో పాల్గొని కన్వెన్షన్ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. న్యాయమైన తమ కోరికలను నిర్వర్తించుకోవడం కోసం కార్మికులు చేసే ఈ పోరాటంపై ప్రభుత్వంగానే యాజమాన్యం గాని నిర్బంధాలు ప్రయోగించాలని చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. ఈ జిల్లా విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కొలగని రమేష్ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు వెంకన్న కార్యదర్శి పులి గణేష్ భద్రాచలం డివిజన్కార్యదర్శి పి శ్రీనివాస్ జి సీతారాములు కే రాఘవేంద్రరావు లీలావతి తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

# నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్ర సురక్షితమైనది

- 11వ తేదీ నాడు నులిపురుగుల నివారణ మాత్రలను మింగించే కార్యక్రమము
- 1 నుండి19 సంవత్సరాల వయస్సు వారు అందరూ ఈ మాత్రను వేసుకోవాలి



పెద్దపల్లి టౌన్ ఆగస్టు 05 అక్షరం న్యూస్

చిన్నపిల్లల నుండి19 సంవత్సరాల వయస్సు వారు అందరూ నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిందని మేరకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము తేది. 11.08 .2025 నాడు జిల్లాలోని అన్ని అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల యందు నిర్వహించుచున్నాము అని మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జరిగిన జిల్లా అదికారుల సమన్వయ కమిటి సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి అన్నారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమములో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి అల్బెండజోల్ మాత్రను మింగిస్తారని 1 నుండి 2 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి సగం మాత్రలు 2 నుండి 3 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి పూర్తి మాత్రను మరియు మిగిలిన వయస్సు గల వారికి పూర్తి అల్బెండజోల్ మాత్రలు 400 యంజిని మింగిస్తారు అని ఈ మాత్ర సురక్షితమైనదని ఎలాంటి సమస్యలు తలెత్తవు అని అన్నారు ఈ కార్యాక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలోని 2,27,250 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందించుటకు సిద్దంగా ఉంచాము అని అన్నారు. పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుంది, రక్తహీనత, చదువుపై శ్రద్ద తగ్గడం, చిరాకు, మతిమరపు లాంటి లక్షణాలు ఉంటాయి అని అన్నారు. నులి పురుగుల నిర్మూలనకు మాత్ర మింగటంతో పాటు అదనంగా నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నిరోదించటానికి, పరిసరాల పరిశుభ్రత, పాదరక్షలు ధరించుట, మరుగుదొడ్డి వాడుట, చేతులను శుభ్రంగా కడగడం, పండ్లను, కూరగాయలను కడుగుట, ఆహారం పై మూతను ఉంచుట, పరిశుభ్రమైన నీరును త్రాగుట, గోర్లను చిన్నవిగా ఉంచుకొనుట చేయాలి అని అన్నారు. తీవ్ర అస్వస్థత కలిగిన పిల్లలకు మరియు పాఠశాలలకు గైర్హాజరు అయిన పిల్లలకు 18.08.2025 వ రోజు మాప్ అప్ డే నాడు అల్బెండజోల్ మాత్రను మింగిస్తారని ఇట్టి కార్యక్రమమును వివిధ శాఖాల అధికారులు సహాకారం అందించి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి. కిరణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీ బి. వేణుగోపాల్ రావు, డి. ఐ. ఈ. ఓ. శ్రీమతి కల్పన, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి శ్రీ జె.రంగారెడ్డి, జిల్లా ఎస్.సి. సంక్షేమ శాఖ అధికారి శ్రీ బి. వినోద్ కుమార్, జిల్లా హాస్పటల్ ఆర్. ఎం. ఓ. డా. రవీందర్, మున్సిపల్ కమీషనర్, సుల్తానాబాద్, శ్రీ టి. రమేష్, మున్సిపల్ కమీషనర్, మంథని శ్రీ సి.హెచ్. వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ, సూపరిండెంట్, శ్రీ సురేందర్, ఐ.ఆర్.సి.ఎస్., ఛైర్మెన్ శ్రీ కె. రాజగోపాల్, 108 సర్వీసుల నుండి కుమారస్వామి పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి వన మహెూత్సవం లక్ష్యాలను పూర్తిచేయాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వన మహెూత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాల పై ఎంపిడిఓ లతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-05 అక్షరం న్యూస్

ఆగస్టు 15 నాటికి వన మహెూత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి వన మహెూత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాల పై ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఆగస్టు 15 నాటికి ప్రతి మండలంలో కేటాయించిన లక్ష్యాల మేరకు వన మహెూత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో గ్రౌండ్ కావాలని, లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు చూడాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు.

పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ లో ప్రతి గ్రామానికి సంబంధించిన వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు





ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 05(అక్షరం న్యూస్) ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేసిన సీఐ సుబ్బారెడ్డి

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల రైతు వేదికలో అన్ని గ్రామాల ట్రాక్టర్ డ్రైవర్లకు మరియు ఓనర్లకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ డ్రైవర్లకు ఓనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి స్థానిక తాసిల్దార్ ధీరజ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా సి ఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అతివేగంగా జాగ్రత్తగా నడపకూడదని సూచించారు. టాక్టర్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఇన్సూరెన్స్, డ్రైవర్స్ కి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని మైనర్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.

నిరుపేద కుటుంబాలకి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేసేవారు అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఇసుక సరఫరా చేయకూడదని, అక్రమంగా ఇసుక ను తరలించి అధిక లాభం కోసం ఇసుక డంపులని ఏర్పాటు చేసి తర్వాత అధిక డబ్బులు వసూలు చేసి ఇసుక సరఫరా చేయకూడదు అన్నారు. చట్టవ్యతిరేకంగా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్ తో సరఫరా చేయకూడదు అని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టబరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**ఇసుక రవాణాకు అనుమతులు పరిమితి తప్పనిసరి.. తాసిల్దార్ ధీరజ్ కుమార్**

ఇసుక రవాణా అనేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే సరఫరా చేయాలని ఓదెల మండలంలో ట్రాక్టర్ లోడుకు ఇసుకకు గరిష్టంగా 1150 రూపాయలు మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వాదేశాలను అతిక్రమిస్తే మొదటిసారిగా ఫైన్ 25,000 రెండవసారి సీజ్ చేయబడునని తెలిపారు. ఇసుక రవాణాకు అనుమతులు పరిమితులు తప్పకుండా పాటించాలని లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుందని తాసిల్దార్ దిరాజ్ కుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోత్కపల్లి దీకొండ రమేష్ తోపాటు పోలీస్ సిబ్బంది మాజీ మండల వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ ముదిరాజ్ దూలం సదానందం జాగిరి కిషోర్ గౌడ్ శెట్టి అల్లోజీ తోపాటు , 150 మంది ట్రాక్టర్ ఓనర్లు , డ్రైవర్లు పాల్గొన్నారు

# లిఅక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సిజ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను పోలీసులు గుర్తించగా రెవిన్యూ శాఖ అధికారులు సీజ్ చేశారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు లిసప్తగిరి కాలనీలి లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 130 ట్రాక్టర్ ల ఇసుక డంపులను గుర్తించడం జరిగింది. సప్తగిరి కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచిన విషయంపై గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి రామగుండం తహసీల్దార్ కి సమాచారం అందించగా వారు ఆర్ ఐ ని పంపగా వారి సమక్షంలో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గారు తెలిపారు. సిజ్ చేసిన తదుపరి విచారణ తరువాత వేలం వేసి వచ్చిన ఆదాయం ను ప్రభుత్వం ఖజానాకు పంపడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...రామగుండంలో స్థానిక ఎమ్మెల్యే గారు, గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల స్థానిక అవసరాలకు గోదావరి నుంచి ఇసుక తీసుకునేలా కల్పించిన వెసలుబాటును కొంతమంది అక్రమార్కులు వారి స్వలాభం కోసం దుర్వినియోగం చేస్తూ అధిక లాభం కోసం ఇసుక అక్రమంగా తరలించి డంపులు గా పోసి అక్రమార్జన కోసం ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది ఇది చట్టరీత్యా నేరం . అక్రమంగా ఇసుక రవాణా చేసిన దంపుగా నిలువచేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.



## ఐ ఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంకు ఖిలాషాపూర్ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 05: దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ వారు స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాం ద్వారా పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ కు సంబంధించిన ఎనిమిది వారాల ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించారు. ఈ కోర్సుకు మండలంలోని ఖిలాషాపూర్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులు ఎంపికయినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రదానోపాధ్యాయుడు డాక్టర్ భారత రవిందర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల కాలవ్యవధి గల ఈ కోర్సు విద్యార్థులలో సాంకేతిక నైపణ్యాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు,పాఠశాల విద్యార్థులు ఉన్నత విద్యా సంస్థలతో అనుసంధానం అవడం వల్ల సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తి కలుగ తుందన్నారు. ఈ కోర్సు ఇన్చార్జిగా గణిత ఉపాధ్యాయుడు సరాబు శ్రీనివాస్



వ్యవహరిస్తారని తెలిపారు,కార్యక్రమంలో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కేశపెద్ది నర్సింహ్మరాజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ బి.లావణ్య, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)ఆగస్టు 5, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,



రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలని, బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని తెలిపారు.ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని, గర్రెపల్లి పి.హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మిషన్ మరమ్మత్తు3 రోజులలో చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ తో డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి మోగ్గు వేసిన వైస్ చైర్మన్ పరమేష్ పటేల్





మద్నూర్ / ఆగస్టు 05-08-2025

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గంలోని డోంగ్లీ మండలం మొఘ గ్రామంలో మంజూరైనా ఇందిరమ్మ ఇంటికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మోగ్గ వేశారు. మంగళవారం రోజున మొఘ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మోగ్గు వేసి ఇంటి నిర్మాణం కొరకు తొలి అడుగు వేయడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా కుటుంబ సభ్యులు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యువ నాయకుడు పరమేష్ పటేల్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పాలనలో పేద వారికి ఇండ్లు మంజూరు కాకా ప్రజలు అనేక ఇబ్బందులలో వారి యొక్క జీవనం కొనసాగించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద కుటుంబాలకు పెద్ద పీఠ వేయడం జరిగిందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ప్రత్యక దృష్టితో అన్ని వర్గాల వారికి లబ్ధిచేకూర్చి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిన విషయాన్నీ తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం తో సంతోషంగా ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కొరకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా వారికి ఇసుక తదితర వస్తువులు సులభంగా లభ్యం అయ్యే విధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన విధానంలో ఇందిరమ్మ ఇండ్ల తో పాటు నూతన రేషన్ కార్డులు మంజూరు కావడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు సలాం కొట్టడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవెల్లి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణం మోగ్గు కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, ఇందిరమ్మ ఇండ్లు కమిటీ సభ్యులు , ఇందిరమ్మ లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ఆగస్టు 8 వరకు సమీకృత కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంపు నిర్వహణ**
- **ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 05 అక్షరం న్యూస్


ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపు ను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని , ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు.

బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు.

ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో(యు. ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

**హీరోయిన్ మృణాళ్ ఠాకూర్**



ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ- మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.

## 'మిస్టర్ యాంగ్రీ' ..



ఇంగ్లాండ్‌లో ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్టులో టీమ్‌ఇండియా పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనతో హీరో అయ్యాడు. ఆశల్లేని స్థితిలో నుంచి టీమ్‌ఇండియాను రేసులో నిలిపాడు. ఆఖరి రోజు ఇంగ్లాండ్ విజయం లాంఛనమే అనుకున్న దశలో ప్రత్యర్థి నుంచి గెలుపును లాగేసుకున్నాడు. నిప్పులు చెరిగే బంతులతో ఇంగ్లాండ్ లోయార్డర్?ను చిత్తు చేసి భారత్?కు చరిత్రాత్మకమైన విజయాన్ని కట్టబెట్టాడు.సిరాజ్ ఈ మ్యాచ్?లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్?, 5 రెండో ఇన్నింగ్స్?) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. అతడి అద్భుత ప్రదర్శనకుగానూ సిరాజ్?పై మాజీలు ప్రశంసలు కురిస్తున్నారు. వారెవ్వా సిరాజ్ అంటూ మెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ నాజీర్ హుస్సేన్ ఓ ఆసక్తికరమైన విషయం షేర్ చేసుకున్నాడు. బెన్ స్టోక్స్? సారథ్యంలోని ఇంగ్లాండ్ జట్టు, సిరాజ్?కు ఓ నిక్?నేమ్ పెట్టినట్లు చెప్పాడు. అతడని వాళ్లు అదే పేరుతో పిలుస్తారని ముద్దుపేరు రివీల్ చేశాడు. సిరాజ్ మైదానంలో ఎప్పుడూ అగ్రెసివ్?గా ఉంటాడు. అతడు ఫుల్ ఫైర్?తో బౌలింగ్ చేస్తుంటాడు. అందుకే ఇంగ్లాండ్ జట్టు సిరాజ్?కు 'మిస్టర్ యాంగ్రీ' అనే నిక్?నేమ్ పెట్టిందని నాజీర్ హుస్సేన్ చెప్పాడు. అలాగే ఓవల్?లో అతడి బౌలింగ్?ను మెచ్చుకున్న నాజీర్, సిరాజ్? ఈ స్థాయికి చేరుకోవడానికి ప్యాషన్ అండ్ స్కిల్ ఇలా ప్రతీది కలిగి ఉండి 'వినోదం పంచేందుకే పుట్టాడు'?గా అభివర్ణించాడు.

# యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన తండ్రి కొడుకులకు అభినందనలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 05 అక్షరం న్యూస్

యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని అధిరోహించిన పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి లను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తండ్రి కొడుకులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సెంటనరీ కాలనీకు చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఒక మాజీ సైనికుడు ఇంటర్నేషనల్ మౌంటనీర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఇప్పటికే దాదాపు 12 పర్వతాలను అధిరోహించిన లెంకల మహిపాల్ రెడ్డి తన కొడుకును కూడా పర్వతారోహకుడిని చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం పర్వతాన్ని అధిరోహించేలా శిక్షణను ఇవ్వడం జరిగింది.

శిక్షణా నంతరం హిమాచల్ ప్రదేశ్ లోని పతాల్సు పర్వతాన్ని వివేకానంద రెడ్డి అధిరోహించడం జరిగింది . తనలో ఉన్న ఆసక్తి ని గమనించిన తండ్రి మహిపాల్ రెడ్డి శిక్షణను ఇచ్చి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం అయినటువంటి మౌంట్ ఎల్బ్రస్(5642%వీ%) పర్వతారోహణకు ఈనెల 28న రష్యాకు బయలుదేరడం జరిగింది అక్కడ చేరుకున్న వివేకానందకు ఐదు రోజుల శిక్షణ అనంతరం పర్వతాన్ని మూడవ తారీకు ఆదివారం రోజున అధిరోహించడం జరిగింది.అత్యంత ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ మాస్టర్ వివేకానంద రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై లిసే నోటు డ్రగ్స్‌లి అనే బ్యానర్ ని ఆవిష్కరించడం జరిగింది . యువత మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనేదే మహిపాల్ రెడ్డి యొక్క ముఖ్య ఉద్దేశం మహిపాల్ రెడ్డి అధిరోహించిన అన్ని పర్వతాలపై సే నోటు డ్రగ్స్ అనే నినాదాన్ని గట్టిగా వినిపించడం జరుగుతుంది, రాబోయే కాలంలో మరిన్ని పర్వతాలను అధిరోహించి మన తెలంగాణ మరియు భారతదేశ కీర్తి పతాకాలను పర్వతాలపై ఎగురవేయాలని కలెక్టర్ తెలిపారు .తమకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన గౌరవ పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు మహిపాల్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో పలు రికార్డులు నమోదు







ఇది సాధారణ టెస్టు సిరీస్ కాదు. ఇటీవల కాలంలో జరిగిన ఆల్ టైమ్ బెస్ట్ సిరీస్?లలో అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీ టాప్ లిస్టులో ఉంటుందని చెప్పవచ్చు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు జరిగిన 854 టెస్టు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. అందులో కేవలం రెండు సందర్భాల్లోనే 7,000o పరుగులు నమోదయ్యాయి. ఈ రెండింటిలో తాజా అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీ ఒకటి. 1993లో జరిగిన యాషెస్ సిరీస్ (6 మ్యాచ్‌లు, 7,221 పరుగులు) తర్వాత, ఇప్పుడు ఇంగ్లాండ్- భారత్ 2025 (5 టెస్టులు, 7,187 పరుగులు) సిరీస్ ఈ ఘనతను సాధించింది.సిరీస్‌లో మొత్తం 7,187 పరుగులు నమోదు కావడం చరిత్రలోనే రెండోసారి. ఓ వైపు ఇంగ్లాండ్ బ్యాటర్లు, మరోవైపు భారత యువ బ్యాటర్ల అద్భుత ప్రదర్శనతో అభిమానులకు ఎన్నో ఆహ్లాదకరమైన క్షణాలు దక్కాయి. మొత్తం 19 సెంచరీలు, 470 బౌండరీలు కేవలం ఇండియా ఆటగాళ్లవే కావడం, రెండు దేశాల కలిపి పరుగుల వరదలో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ సిరీస్‌ని టెస్ట్ క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు.భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సిరీస్‌లో మొత్తం 754 పరుగులు చేసి, గ్రాహామ్ గూచ్ (752 %-% 1990) రికార్డును అధిగమించాడు. ఇండియా తరఫున టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా గిల్ రికార్డును నెలకొల్పాడు. అంతే కాదు, సిరీస్‌లో నాలుగు సెంచరీలు బాదడం ద్వారా డాన్ బ్రాడ్‌మన్, కోహ్లీ, గావస్కర్ లాంటి దిగ్గజాల సరసన నిలిచాడు. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తన 13వ సెంచరీని భారత్‌పై నమోదు చేసి, ఒకే జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన ఇంగ్లాండ్ బ్యాటర్‌గా చరిత్రలో నిలిచారు. అలాగే సొంత గడ్డపై భారత్‌పై 2,000 పరుగుల మైలురాయిని దాటిన రెండో ఆటగాడిగా డాన్ బ్రాడ్‌మన్ తరువాత రూట్ నిలిచారు. మరోవైపు జడేజా ఈ సిరీస్‌లో ఆరు హాఫ్ సెంచరీలు బాది కొత్త రికార్డు నెలకొల్పారు.తాజాగా ముగిసిన ఐదో టెస్టులో ఇండియా 6 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది. ఇది భారత టెస్టు చరిత్రలో అత్యంత తక్కువ మార్జిన్ విజయం. చివరి రోజు మ్యాచ్ ఉత్కంఠ కొనసాగింది. 339-6తో బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్?ను టీమ్‌ఇండియా 28 పరుగులిచ్చి చివరి నాలుగు వికెట్లు పడగొట్టి చిరస్మరణీయ విజయం అందుకుంది.1993లో జరిగిన యాషెస్ సిరీస్‌లో మొత్తం 6 మ్యాచ్‌లలో 7,221 పరుగులు నమోదయ్యాయి. అయితే అది ఆరు టెస్టు మ్యాచ్?ల సిరీస్. కానీ, ఐదు టెస్టుల సిరీస్ తీసుకున్నట్లైతే మాత్రం ఆ రికార్డ్ బ్రేక్ అయినట్లే. ఈసారి ఇంగ్లాండ్ ఇండియా సిరీస్‌లో 7,187 పరుగులు నమోదు కావడంతో 30 ఏళ్ల రికార్డు పక్కనపడింది.

# ధనశ్రీ వర్మ ప్రశాంతంగా, ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చింది





టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజేంద్ర చాహల్‌తో విడాకుల తరువాత కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ దుబాయ్‌కు మకాం మార్చేసింది. చిన్నప్పటి నుంచి ఎక్కువగా దుబాయ్‌లోనే గడిపిన ధనశ్రీ.. ఇటీవల నగరాన్ని తిరిగి సందర్శించింది. దుబాయ్‌లో విహరిస్తూ.. అక్కడ తీసుకున్న పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఓ జీవితాంతం అనిపించిన ఆ తరువాత మళ్లీ దుబాయ్‌కి తిరిగి వచ్చాను. నేను ఇక్కడే పెరగడంతో నాకు చాలా ముఖ్యమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో చూడటం నా హృదయాన్ని కదిలించింది. ఈ అందమైన హిందూ ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉంది. శాంతియుతంగా, శక్తివంతంగా, సంస్కృతి, సమాజాన్ని స్వీకరించడంలో ఈ నగరం ఎంత దూరం వచ్చిందో గుర్తుచేస్తుంది. వృద్ధి, మూలాలు, పునఃసంయోగానికి కృతజ్ఞతలు.." అంటూ ఆమె రాసుకొచ్చారు. దుబాయ్ వాస్తుశిల్పపరంగానే కాకుండా.. విభిన్న సంస్కృతులు, మత సామరస్యాన్ని స్వీకరించడంలో కూడా ఎలా మారిపోయిందో ఆమె వివరించింది. యుజ్వేంద్ర చాహల్-ధనశ్రీ వర్మ డిసెంబర్ 2020లో వివాహం చేసుకున్నారు. ఏడాదిన్నరపాటు కలిసి ఉన్న ఈ జంట.. ఆ తరువాత విభేదాలు రావడంతో దూరంగా ఉన్నారు. జూన్ 2022 నుంచి ఇద్దరు విడిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5న విడాకుల కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాంద్రాలోని ముంబై ఫ్యామిలీ కోర్టులో వీరికి విడాకులు మంజూరు చేసింది. ధనశ్రీ వర్మకు చాహల్ 4 కోట్ల రూపాయల కంటే ఎక్కువ భరణం ఇచ్చారని ప్రచారం జరిగింది. చివరి రోజు విడాకుల విచారణ సందర్భంగా చాహల్ "బి యువర్ ఓన్ షుగర్ డాడీ" అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి రావడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి ధనశ్రీ వర్మను సోషల్ మీడియాలో 'షుగర్ డాడీ' అంటూ నెటిజన్లు, చాహల్ అభిమానులు విమర్శిస్తున్నారు. తాజాగా రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో చాహల్ కామెంట్స్ చేసిన కాసేపటికే.. ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో పిక్స్‌ను షేర్ చేసింది. వివాదం సృష్టించే ఉద్దేశం తనకు లేదని చెప్పిన చాహల్.. ఇన్‌డైరెక్ట్‌గా ధనశ్రీ వైపు జరిగిన తప్పు కారణంగానే విడాకులు తీసుకున్నట్లు చెప్పాడు. మొదట్లో తాను స్పందించకూడదని అని అనుకున్నానని.. ఇప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. తాను ఎవరినీ అవమానించలేదని.. సందేశాన్ని మాత్రమే తెలియజేయాలని అనుకున్నానని చెప్పుకొచ్చాడు. చాహల్ ఈ కామెంట్స్ చేసిన తరువాత ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక పోస్ట్‌ను షేర్ చేసింది. చాహల్ ఎలాంటి కామెంట్స్ చేసినా.. తాను ప్రశాంతంగా ఉంటానని ఆమె ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చిందంటూ నెటిజన్లు అంటున్నారు.


# ఉస్తాద్‌లో పవన్ షెడ్యూల్ పూర్తి

**దర్శకుడు హరీశ్ శంకర్ వెల్లడి**



పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు– తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు– హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు–కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

# భారత్-చైనా యుద్ధం ఆధారంగా 120 బహదూర్




బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' . 1962లో జరిగిన భారత్–చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

## మెస్సీ భారత్ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్

ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ డిసెంబర్ 12న భారతదేశానికి రానున్నాడు. కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీలలో మెస్సీ సందర్శన జరగనుంది. 2011లో కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో వెనిజులాతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన మెస్సీకి.. 14 ఏళ్ల తర్వాత ఇది రెండోసారి భారత్ లో పర్యటించడం. ప్రస్తుతం 38 ఏళ్ల మెస్సీ అమెరికాలోని మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మయామీ జట్టు తరపున ఆడుతున్నాడు. కోల్‌కతాలో రెండు రోజులు ఉండనున్న మెస్సీ.. అక్కడ డిసెంబర్ 13న %ఎ×్రూ% రోడ్డులో 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడు. అయితే.. ఇది ప్రపంచంలోనే మెస్సీ యొక్క అతి పెద్ద విగ్రహంగా నిలుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో %+ూాూ% కన్సర్ట్ తో పాటు సౌరవ్ గంగూలీ, జాన్ అబ్రహం, లియాండర్ పేస్, బైచుంగ్ భూటియా వంటి ప్రముఖులతో కలిసి.. ఏడు మంది ఆటగాళ్లతో కూడిన సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఇక ఆ తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లతో ఒక మాస్టర్ క్లాస్ కూడా జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కన్సర్ట్ లో పాల్గొని మెస్సీని సన్మానించనున్నారు.

# పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

**జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు**




జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృధ్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృధ్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది.

సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహా జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# మృణాల్ ప్రేమలో ధనుష్

**చక్కర్లు కొడుతున్న రూమర్స్**


కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. చేతులు పట్టుకుని మాట్లాడుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లవ్ గాసిప్‌కు బలం చేకూరింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం, మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ధనుష్, మృణాల్ గతంలోను జంటగా కనిపించారు. జూలై 3న, రచయిత్రి–నిర్మాత కనికా ధిల్లన్ ధనుష్ తదుపరి చిత్రం 'తేరే ఇష్క్ మే' కోసం ఏర్పాటు– చేసిన పార్టీలో మృణాల్ సందడి చేసింది. కనికా షేర్ చేసిన ఫొటోల్లో మృణాల్, ధనుష్ సినిమా యూనిట్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తూ ఫోటోలకు ఫోజులివ్వడంతో అప్పటి నుండే వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారన్న రూమర్స్ గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ధనుష్ కానీ,




మృణాల్ కానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం వీరిద్దరిపై రకరకాల కామెంట్లు– కొనసాగుతున్నాయి.

# విశ్వంభరలో ఆషిక రంగనా పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు–, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.






Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609